క్లుప్తంగా

ఎడ్లబండి విజేతలకు బహుమతి



బహుమతి అందిస్తున్న నిర్వాహకులు

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ శ్రీయోగానంద లక్ష్మీనర్సింహుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రైతులకు ఎడ్లబండి పోటీలు నిర్వహించారు. స్థానిక ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో పోటీలు నిర్వహించారు. ఆర్గనైజర్ సంకెన్ల లక్ష్మణ్, నాయకులు తీగెల అశోక్‌గౌడ్, సీపెల్లి అంజయ్య విజేతలకు బహుమతి అందించారు. మొదటి స్థానంలో నిలిచిన దాడి రవికి పది తులాల వెండి, రెండోస్థానం నిలిచిన టి.ప్రవీణ్‌కు ఐదుతులాల వెండి, మూడోస్థానంలో నిలిచిన ప్రమోద్‌కు మూడుతులాల వెండి అందించారు. కార్యక్రమంలో ఆరుకోల్ల శంకర్, ఉయ్యాల వెంకటేశ్, బొజ్జ పెద్దులు, రాజన్న, మూడపెల్లి లస్మయ్య, స్వామి పాల్గొన్నారు.

చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే



వేడుకల్లో చిన్నారుల బృందం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ అంజలి మాట్లాడుతూ ప్రిస్కూల్ పిల్లల అభివృద్ధి, నైపుణ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వేడుకల్లో ముర్మూర్, ఎల్లంపల్లి కేంద్రాల చిన్నారులు, తల్లులు హాజరుకాగా కేంద్రాల నిర్వాహకులు పెండ్యాల విమలమ్మ, కమ్మల గాయత్రి, కొదురుపాక లక్ష్మి, వి.శారద, పెసరి జ్యోతి, స్వాతి, స్రవంతి, పుష్ప, శిరీష, మౌనిక, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హోమం



హోమంలో పాల్గొన్న దంపతులు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలోని శ్రీమహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఘనంగా హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం కుంకుమార్చనలు, సహస్రనామపూజలు, మండపారాధన తదితర పూజలు నిర్వహించారు.

కనగర్తిలో చలివేంద్రం ప్రారంభం



ప్రారంభిస్తున్న కార్మికుడు రాజయ్య

ఓదెల: మండలంలోని కనగర్తి గ్రామం అంబేద్కర్ విగ్రహం వద్ద చలివేంద్రాన్ని సఫాయి కార్మికుడు కొండ్రు రాజయ్య శనివారం ప్రారంభించాడు. ఎండల తీవ్రత పెరగడంతో గ్రామస్తులు, ప్రయాణికులకు, బాటసారుల కోసం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి ముత్యాల సందీప్ తెలిపారు. మాజీ ఎంపీటీసీ చొప్పరి రాజయ్య, నాయకులు తోట కొముురయ్య, పంచాయతీ సిబ్బంది నాగయ్య, జాకీర్, శ్రీనివాస్, రమేశ్, సరిత, రాజ్‌మహ్మద్ పాల్గొన్నారు.

ఆరుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు



పరీక్షిస్తున్న పోలీసులు

జూలపల్లి: పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రంలోని చర్చి సమీపంలో ఎస్సై శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. వాహనాల అనుమతి పత్రాలు, వివరాలను అడిగి తెలుసుకున్నారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు చేసి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఎర్లీబర్డ్ ఆఫర్‌పై విస్తృత ప్రచారం చేయండి

- మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్



మాట్లాడుతున్న కమిషనర్ శ్రీకాంత్

కోల్‌సిటీ: ఆస్తిపన్ను ముందస్తు చెల్లింపు(ఎర్లీ బర్డ్) ఆఫర్‌పై 5శాతం రాయితీ పొందడానికి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్ అధికారులను ఆదేశించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ముందస్తుగా ఆస్తి పన్ను చెల్లింపుపై 5శాతం రాయితీ పొందడానికి ఏప్రిల్ 30తో గడువు ముగియనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం మున్సిపల్ సిబ్బంది విస్తృత ప్రచారం కల్పించాలని, ఈ ప్రచారంలో అన్నివిభాగాల సిబ్బంది భాగస్వాములు కావాలన్నారు. సమస్యలపై ఫిర్యాదు చేయడానికి కార్యాలయానికి వచ్చే సందర్శకులతో, వినయంగా మాట్లాడి వారి ఇబ్బందులు తీర్చడానికి చొరవ చూపాలన్నారు. నగరపాలక సంస్థ గౌరవ ప్రతిష్టలు పెరిగేలా సిబ్బంది నడుచుకోవాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ కార్యాలయ పనివేళల్లో అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎన్నికల విధులు నిర్వహించడానికి ఏ సమయంలోనైనా అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్ఈ చిన్నారావు, ఈఈ సుచరణ్, ఏసీపీ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీసీఈవో ఆకస్మిక పర్యటన



రిజిస్టర్లను పరిశీలిస్తున్న జెడ్పీసీఈవో నరేందర్

ఎలిగేడు: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం జెడ్పీసీఈవో కె.నరేందర్ ఆస్మికంగా పర్యటించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పనితీరు, హాజరు, రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. అమ్మ ఆదర్శపాఠశాలలు, తాగునీటి సమస్య, ఉపాధిహామీ పనుల నిర్వహణ తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలిగేడు జెడ్పీ హైస్కూల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను సందర్శించారు. ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో అనిల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ జగదీష్, ఈజీఎస్ ఏపీవో సదానందం, ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ యశశ్రీ, సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.



బోనంతో ఎమ్మెల్యే విజయరమణారావు

ఘనంగా పోచమ్మ బోనాలు



బోనంతో మహిళలు

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని పూసాలలో బొడ్రాయి, శ్రీభూలక్ష్మి, మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపన, పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొని బోనం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. హాజరైన భక్తులందరికీ పూజారి రమేశ్‌శర్మ ఆశీర్వచనం అందజేశారు. ప్లాట్‌ఫామ్ నిర్మాణం గ్రానైట్ దాత వలస స్వరూప-నీలయ్య దంపతులు, వివిధ కుల సంఘాల నాయకులు, పార్టీల నాయకులు కోట రంగారెడ్డి, తిరుపతిరెడ్డి, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, పురం ప్రేమ్‌చందర్‌రావు, శంకర్, రవీందర్, గుర్రాల శ్రీనివాస్, కంజాల తిరుపతి, సతీశ్, పురం రమణ, సతీశ్, కాల్వల శ్రీనివాస్, ప్రకాశ్‌రావు, కిషోర్, అన్నయ్యగౌడ్, అబ్బయ్యగౌడ్, మహేందర్, శ్రీనివాస్, గణేశ్, సతీశ్, చిన్న శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

రామగిరి: రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులు ఉపాధిహామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్డీవో రవీందర్ రాథోడ్ హాజరయ్యారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో ఏప్రిల్ 1, 2023 నుంచి మార్చి 31, 2024 వరకు చేపట్టిన ఉపాధి పనులపై సమీక్ష నిర్వహించారు. మండలంలో 279 పనులను తనిఖీ చేసి ఆయా గ్రామపంచాయతీల్లో జరిగిన రూ.2,16,04,620 ఉపాధి హామీ పనులపై క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన వివరాలను అధికారులు వెల్లడించారు. లద్నాపూర్ గ్రామానికి సంబంధించిన పనుల వివరాలను గ్రామ పంచాయతీల వారీగా అధికారులతో సమీక్షించారు. పనులకు సంబంధించిన ఫొటోలు ఉన్నా.. అవి జరిగినట్టు కనిపించకపోవడంతో రూ.1000 ఫైన్ విధించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శైలజారాణి, జిల్లా విజిలెన్స్ అధికారి కొమురయ్య, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి గణేశ్, అధికారులు రాఘవులు, శరత్, అమృత్‌కుమార్, ఈసీ లక్ష్మణ్, టీఏలు మహేశ్, అఖిల, సుప్రియ పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి సమస్య రాకుండా చర్యలు



పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి ఆశలత

మంథని: వేసవి సీజన్‌లో గ్రామాల్లో నీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి ఆశలత తెలిపారు. శనివారం మంథని మండలం సూరయ్యపల్లి గ్రామాల్లో పలు వార్డులను సందర్శించారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. అనంతరం గ్రామంలోని డంపింగ్ యార్డు, శ్మశాన వాటిక, పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఏపీవో ఆరిఫ్, పంచాయతీ కార్యదర్శి మౌనిక ఉన్నారు.

ఓటింగ్ సౌకర్యాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న స్వీప్ అధికారులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్ ఉద్యోగ వికాస కేంద్రం మిలీనియం హాలులో శనివారం ఓటింగ్ సౌకర్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో స్వీప్ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు, విశ్రాంత ఉద్యోగులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లకు అవగాహన కల్పించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్‌ఖాన్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు ఉండాల్సిన సౌకర్యాల కల్పనపై వివరించారు. సీడీపీవో స్వరూపరాణి, మున్సిపల్ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణలత పాల్గొన్నారు.

ఓదెలలో ఓటు అవగాహన ర్యాలీ

ఓదెల: ఓదెలలో తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో తిరుపతి ఆధ్వర్యంలో ఓటు అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఓదెల తహసీల్దార్ కార్యాలయం నుంచి రైల్వేస్టేషన్ మీదుగా జగదాంబసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఓటుహక్కును సద్వినియోగం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు రాజేందర్, నర్సింగ్, డాక్టర్ షాబోద్దీన్, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

‘ఆపరేషన్ గరుడ’కు రూ.లక్ష విరాళం



చెక్కు అందిస్తున్న బ్యాంక్ అధికారులు

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ‘ఆపరేషన్ గరుడ’ కోసం అవసరమైన డ్రోన్ కెమెరా కోసం యూనియన్ బ్యాంకు పెద్దపల్లి బ్రాంచి వారు రూ.లక్ష విరాళం అందజేశారు. ఏసీపీ గజ్జికృష్ణ, సీఐ కృష్ణ, సత్యనారాయణ, ఎస్సైలు లక్ష్మణ్‌రావు, మల్లేశ్‌కు శనివారం చెక్కు అందించారు.

నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో శశికళ

పాలకుర్తి: గ్రామాల్లో ప్రస్తుత వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శశికళ అధికారులను ఆదేశించారు. శనివారం కన్నాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో కన్నాల, జీడీనగర్, బామ్లానాయక్‌తండా, గుంటూర్‌పల్లి, ఎల్కలపల్లి గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో నీటి నిర్వహణపై సమావేశం నిర్వహించారు. తాగునీటి నిర్వహణ, బోర్‌వెల్ రిపేర్లు, పైప్‌లైన్ లీకేజీలు వంటి మరమ్మతు పనులను రెండురోజుల్లోగా పూర్తిచేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

గీతకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొమురయ్య



కొమురయ్యను సత్కరిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: సర్వాయిపాపన్న గీతకార్మిక సంఘం జిల్లా కార్యవర్గాన్ని శనివారం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పర్శరాం సమక్షంలో ఖరారు చేశారు. జిల్లా అధ్యక్షుడిగా పడాల కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా బొంగోని సదయ్యగౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొమురయ్యను పలువురు నాయకులు సత్కరించారు. సభ్యులు సత్తయ్య, సారయ్య, శంకర్, లింగయ్య, వెంకటేశం, రమేశ్ ఉన్నారు.

మెడికల్ కార్డు రెన్యూవల్ కోసం లైవ్ సర్టిఫికెట్ తప్పనిసరి

గోదావరిఖని: మెడికల్ కార్డు కలిగి ఉన్న సింగరేణి మాజీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల భార్యలు రెన్యూవల్ కోసం లైవ్ సర్టిఫికెట్ సమర్పించాలని ఆర్జీ-1 డీజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మెడికల్ కార్డు రెన్యూవల్ కోసం ఏటా నవంబర్‌లో లైవ్ సర్టిఫికెట్ సమర్పించాలని సూచించారు. కానీ దాదాపు 1231 మంది మాజీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల భార్యలు గతేడాది నవంబర్ నుంచి ఇప్పటివరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించలేదన్నారు. దీంతో వారి మెడికల్‌కార్డు సేవలు నిలిచిపోయాయని తెలిపారు. మెడికల్ కార్డు రెన్యూవల్ కోసం లైవ్ సర్టిఫికెట్ సమర్పించని వాళ్లు ఆన్‌లైన్ ద్వారా లైవ్ సర్టిఫికెట్ సమర్పించి రెన్యూవల్ చేసుకొని, అత్యవసర వైద్యసేవలు పొందాలన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల ముగింపు



సత్కరిస్తున్న ఫైర్ ఆఫీసర్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో అగ్నిమాపక వారోత్సవాలు శనివారం ముగిశాయి. వారంరోజుల పాటు పలు ఆసుపత్రులు, పెట్రోల్‌పంపులు, అపార్ట్‌మెంట్లలో ప్రజలందరికీ అవగాహన పెంచేలా బస్టాండ్, రైల్వేస్టేషన్లలో అవగాహన కార్యక్రమాలు, మాక్‌డ్రిల్స్ నిర్వహించారు. శనివారంతో వారోత్సవాల ముగింపు కార్యక్రమం అగ్నిమాపక కేంద్రంలో నిర్వహించారు. అగ్నిమాపక శాఖలో సేవలందించి రిటైర్డ్ అయిన అధికారులను ఫైర్ ఆఫీసర్ దేవసంది శ్రీనివాస్ సత్కరించారు.

‘మీ ఓటే ప్రశ్నించే గొంతుక కావాలి’



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ కమలాకర్

సుల్తానాబాద్: ‘మీ ఓటే ప్రశ్నించే గొంతుక కావాలి’ అని శ్రీవాణి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ కమలాకర్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీవాణి కళాశాలలో శనివారం కరీంనగర్‌కు చెందిన హమ్ స్వచ్ఛంద సంస్థ, నేను తప్పక ఓటు వేస్తాను, మీరు కూడా ఓటు వేయండి. కానీ నా ఓటే నా ఆయుధం, అనే నినాదంతో ముద్రించిన పోస్టర్ ఆవిష్కరించినట్లు సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని సూచించారు. మే 13న ఓటు వేసి నిజాయితీ గల నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. సంస్థ ఉపాధ్యక్షుడు కొండకింది వేణుగోపాల్ శర్మ, జిల్లా రమణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

13వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇప్పించాం



మాట్లాడుతున్న మిరియాల రాజిరెడ్డి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో దాదాపు 13 వేల మంది డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇప్పించిన ఘనత తమ యూనియన్‌కే దక్కిందని టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిరియాల రాజిరెడ్డి అన్నారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లలో కార్మికుల అనేక సమస్యలు పరిష్కరించామన్నారు. కోల్ ఇండియాలో లేనివిధంగా అనేక హక్కులు సాధించామని అన్నారు. ప్రస్తుతం గెలిచిన సంఘాలు నాలుగు నెలలుగా కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. వేసవి నేపథ్యంలో కార్మికులకు స్వచ్ఛమైన తాగునీరు, మజ్జిగ అందించాలని, పనిస్థలాల్లో రక్షణ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వేలంతో సంబంధం లేకుండా బొగ్గు గనులను సింగరేణికే కేటాయించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనెల 24న గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్న టీబీజీకేఎస్ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. నాయకులు మాదాసి రామమూర్తి, ఐలి శ్రీనివాస్, సంపత్ కుమార్, సాంబయ్య, చంద్రయ్య, సతీశ్, తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటి, రమేశ్, నరేశ్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబేడ్కర్ పరిచయ సమావేశం

గోదావరిఖనిటౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆదివారం ఉదయం 11గంటలకు అంబేడ్కర్ పరిచయ సమావేశం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు కోఆర్డినేటర్ జి.సుబ్బారావు తెలిపారు. యూనివర్సిటీ కార్యకలాపాలతో పాటు విద్యార్థులకు తరగతులు, పరీక్షలు, ప్రాక్టికల్స్, మోడల్ పేపర్స్ గురించి ఈ సమావేశంలో తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే యూనివర్సిటీ యూట్యూబ్, వెబ్ రేడియోతో పాటు వివిధ మాధ్యమాల ద్వారా విద్యార్థులకు అందజేస్తున్న సేవల గురించి తెలియజేస్తామని పేర్కొన్నారు.

కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు



మిఠాయిలు పంపిణీ చేస్తున్న అభిమానులు

రామగుండం: బీఆర్ఎస్ మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు శనివారం పట్టణంలోని తబితా ఆశ్రమంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, ఉప్పరి లక్ష్మణ్, మాడిశెట్టి రవి, అత్తరొద్దీన్, వేణుగోపాల్, షేక్ ఇంతియాజ్, ఆరుముళ్ల కనకపాల్, పల్లికొండ నరేశ్, నరేశ్, వంశీ, మల్లేశ్, నయీంపాషా ఉన్నారు.

జూలపల్లి: బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో నిర్వహించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు పొలగాని సతీశ్, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు లోక రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మేర శ్రీనివాస్, అంకూస్, బానాల కొమురయ్య, చుక్క మల్లేశం, సాయి, రమేశ్, అబ్బు ఉన్నారు.

ఓదెల: మండలంలోని గోపరపల్లె, మడక, ఓదెల గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు మధ్యవేని రవి, కాశవేని నరేశ్, మ్యాడగోని శ్రీకాంత్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

గురుకుల ప్రవేశ ఫలితాల్లో రాజాపూర్ విద్యార్థుల ప్రతిభ

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామ పరిధిలోని రాజాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు ఐదో తరగతిలో గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందడానికి రాసిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన ముకుంద వైష్ణవి, అవునూరి క్షేత్రజ్ఞ, గడ్డి శ్రీనిధి, ఆవునూరి అక్షయ, రిత్విక, హర్షవర్ధన్, మబ్బు అరుణ్‌తేజ్, గరిగంటి మహేందర్ అర్హత సాధించారు. విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం తిరుపతి, ఉపాధ్యాయులు రాజమౌళి, సృజన, ఎంఈవో సురేంద్రకుమార్ అభినందించారు.

సహకార సంఘం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

ముత్తారం: మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ముత్తారం మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ వరికోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చి రోజులు గడుస్తున్నప్పటికీ కేంద్రాలను ప్రారంభించలేదన్నారు. వాతావరణ పరిస్థితులు చూసి రైతులు ఆందోళన చెందుతున్నారని వాపోయారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోతే రైతుల పక్షాన పోరాడుతామని ఆయన పేర్కొన్నారు.

ఊపందుకున్న ఉపాధి పనులు

ఓదెల: మండలంలో ఉపాధిహామీ పనులు ఊపందుకున్నాయి. మండలంలోని కొలనూర్, ఓదెల, నాంసానిపల్లె, లంబాడితండా, మడక, పొత్కపల్లి గ్రామాల్లో ఉపాధికూలీలు వందల సంఖ్యలో వెళ్తున్నారు. ఎండలతీవ్రత ఉన్నప్పటికీ ఉదయం నుంచే కూలీలు కాలువల పూడికతీత పనులు, జంగిల్ కటింగ్, కుంటలు, చెరువుల్లో పూడికతీత పనులను ముమ్మరం చేస్తున్నారు. ఉపాధి కూలీలకు వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్, నీడ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఎంపీడీవో తిరుపతి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ధాన్యం కుప్పలపై టార్పాలిన్లు



రామగుండం: ఒక్కసారిగా మబ్బులు కమ్మేయడంతో అంతర్గాం మండల పరిధి పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం కుప్పలపై రైతులు టార్పాలిన్లు కప్పారు. ఇప్పటికే ఆరబెట్టిన ధాన్యం నిర్దేశిత తేమ శాతానికి చేరగా క్రమంగా కొనుగోళ్ల ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఇదిలా ఉండగా కొన్ని గ్రామాల్లో ఇప్పుడిప్పుడే కోతలు ప్రారంభించడంతో పలువురు రైతులు ధాన్యాన్ని కేంద్రాలకు చేర్చే పనిలో నిమగ్నమయ్యారు.

అమ్మకథ సీడీ ఆవిష్కరణ

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌కు చెందిన కొలిపాక శ్రీకాంత్ రచించిన అమ్మకథ సీడీని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ఆవిష్కరించారు. నాయకులు మద్దెల రాజయ్య, తూటి రఫీ, వజీద్‌పాషా, గాదం శ్రీనివాస్, కోల విజయ్, లక్కం ప్రభాకర్ ఉన్నారు.

కాంగ్రెస్ కార్పొరేషన్ డివిజన్ అధ్యక్షుల నియామకం

గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్‌లో డివిజన్ అధ్యక్షులను నియమించినట్లు కాంగ్రెస్ నాయకుడు బొంతల రాజేశ్ తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాగూర్ మేరకు రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులను నియమించినట్లు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.

సమ్మర్ క్రికెట్ కోచింగ్ ప్రారంభం



ప్రారంభిస్తున్న జీఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని: హెచ్‌సీఏ, స్థానిక బ్లూస్ క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్‌ను శనివారం స్థానిక జీఎంకాలనీ గ్రౌండ్‌లో ప్రారంభమైంది. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ ఉచిత కోచింగ్ క్యాంపును ప్రారంభించారు. ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, ఎస్‌వోటూ జీఎం రామ్మోహన్, ఎస్ఎస్‌వో వీరారెడ్డి, నిర్వాహకులు కిరణ్‌కుమార్, సురేశ్ పాల్గొన్నారు.